




మంత్రి 'ఆనం'కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎగా ఎన్నికై దేవదాయశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని వారు ఆనం రామనారాయణరెడ్డిని నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిశారు. మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ సతీష్ బాబు, పిఆర్వో చందు వర్మ, ఆత్మకూరు మున్సిపాలిటి కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి తదితరులు మంత్రిని కలిసి సత్కరించి ఎ శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రిని సత్కరిస్తున్న దృశ్యం


శ్రీధర్ .. నన్ను క్షమించు..'ఆదాల'ను నమ్మి మోసపోయా..!

'శ్రీధర్ నన్ను క్షమించు...నువ్వు నా స్నేహితుడివి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నమ్మి మోసపోయాను..ఎన్నికల తర్వాత అందరినీ వదిలి వెళ్లిపోయాడు.. నన్ను క్షమించు" అంటూ వైసిపి సీనియర్ నేత వైవి రామిరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో సంచలనం కలిగింది. మరోవైపు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో వైసిపి నేతలు తమచేత బలవంతంగా ఉద్యోగాలకు రాజీనామాలు చేయించారని పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. మరో వైపు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఎన్నికలకు ముందు పెద్దఎత్తున ప్రచారం నిర్వహించిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఫలితాల తరువాత కనిపించడం లేదు. ఆదాల అండ చూసుకొని శ్రీధర్‌రెడ్డిపై విమర్శలు చేసిన నేతలు, కార్యకర్తలు ఇప్పుడు విలవిల లాడుతున్నారు...

- ◆వైసిపి నేత వైవి రామిరెడ్డి బహిరంగ లేఖ
- ◆నెల్లూరు రూరల్ వైసిపి విలవిల
- ◆ఎన్నికల అనంతరం కనిపించని ఆదాల
- ◆నాయకులపై వలంటీర్లు కేసులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఆదాల ప్రభాకర్ రెడ్డి ఓ మోసగాడు పెద్దమనిషి ముసుగు వేసుకున్న ఓ నయవంచకుడు.... పార్టీ ఓడిపోగానే కార్యకర్తలను వదిలి పారిపోయాడని వైసిపి రాష్ట్ర నేత వైవి రామిరెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. బుధవారం బహిరంగ లేఖ విడుదల చేశారు. ఎన్నికల్లో ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉండి ప్రచారం నిర్వహించారు. శ్రీధర్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. మళ్లీ వైసిపి అధికారంలోకి వస్తుందని కొందరు నాయకులు, కార్యకర్తలు కోటంరెడ్డి సోదరులపై వ్యతిరేకంగా ప్రచారం చేశారు. ఫలితాలు వైసిపికి వ్యతిరేకంగా వచ్చాయి. నెల్లూరు రూరల్‌లో అఖండ విజయం సాధిస్తారని ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఆకాశానికి ఎత్తారు. ఓటమితో ఆదాల ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు వదిలి వెళ్లిపోయారు. నెల్లూరులో వైసిపి నేతలను నమ్ముకొని వలంటీర్ల ఉద్యోగానికి రాజీనామా చేసిన ఇప్పుడు వారు లబోదిబో అంటున్నారు. జిల్లాలో 4447 మంది వలంటీర్లు రాజీనామా చేసినా నెల్లూరు రూరల్‌లో కేసులు నమోదవుతున్నాయి. బుధవారం అనేక చోట్ల వైసిపి కార్పొరేటర్ల , నేతలపై కేసులు పెట్టారు. వైసిపి నేతలతో కార్యకర్తల గొడవలకు దిగుతున్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి నమ్మిన బంటుగా ఉన్న మేయర్ స్రవంతి ఆదాల చెంతకు చేరారు. ఫలితాల అనంతరం తప్పు చేశానని, క్షమించాలని శ్రీధర్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. వైసిపికి రాజీనామా చేసింది. కొందరు నేతలు ఇప్పటికే నగరం విడిచి వెళ్లిపోయారు. ఇటీవల వైసిపి నేత వైవి రామిరెడ్డికి చెందిన కన్‌స్ట్రక్షన్‌లో అక్రమాలు జరిగాయంటూ మైనింగ్ అధికారులు రూ. 75 కోట్లు జరిమానా విధించారు. నేతలు, కార్యకర్తలు ఇబ్బందుల్లో ఉంటే ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఎటు వెళ్లారో ఎవరికీ తెలియదు. ఆదాల చేతిలో మోస పోయామని నేతలు, కార్యకర్తలు ఎంఎల్‌ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వద్దకు చేరడానికి క్యూ కడుతున్నారు. ఆయన క్షమిస్తారా ? శిక్షిస్తారా ? అంటూ ఆందోళన చెందుతున్నారు.... ఏం జరుగ నుందో చూడాలి. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని వదిలి వెళ్లిన కార్పొరేటర్లు అందరూ ఇప్పుడు శ్రీధర్‌రెడ్డితో వెళ్లాలని చూస్తున్నారు. ఏం జరుగుతుందోనని ఆసక్తి అందరిలో నెలకొంది.



ఆదాల ప్రభాకర్‌రెడ్డి నయవంచకుడుని లేఖ విడుదల చేస్తున్న వైసిపి నేత వైవి రామిరెడ్డి

ఆదాల ప్రభాకర్ రెడ్డి ఓ మోసగాడు : వైవి రామిరెడ్డి

ఆదాల ప్రభాకర్‌రెడ్డి పెద్ద మనిషి ముసుగువేసుకున్న ఓ నయ వంచకుడు..కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యక్తిత్వాన్ని హననం చేయించేందుకు నా చేత కుట్ర చేయించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని బహిరంగ క్షమాపణ అడుగుతున్నా..40 ఏళ్ల స్నేహితుడు నా కోటంరెడ్డి .. పొరపాటు చేశాను... క్షమించండి .కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాకు గత 40 ఏళ్లుగా మంచి స్నేహితుడు. అలాంటి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై 16 నెలలుగా ఆదాల ప్రభాకర్ రెడ్డి నాచేత విపరీతంగా దష్ప్రచారం చేయించడమే కాకుండా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబాన్ని ఛిద్రంచేసే రీతిలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడే కుట్రకి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూత్రధారి. రాజకీయాలలో అబద్దాలతో కూడుకున్న వ్యక్తిగత విమర్శలు మంచిదికాదని, ఆదాల ప్రభాకర్ రెడ్డికి నేను అనేక సార్లు హితవు చెప్పాను. కానీ వినలేదు. అధికారాన్ని అడ్డంపెట్టుకున్న ఆదాల మమ్మల్ని భయభ్రాం తులను చేసి, బెదిరించి, మాచేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి వ్యతిరేకంగా పచ్చి అబద్దాలతో కూడుకున్న వ్యక్తిగత విమర్శలు చేయించాడు. సోషల్ మీడియాకు ఆదాల రూ.2 కోట్లు ఖర్చుపెట్టాడు.కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై అబద్ధాలతో కూడుకున్న వ్యక్తిగత విమర్శలు చేయించాడు. ఆ విమర్శలు చూసి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబం ఎంత మానసిక క్షోభ అనుభవించిందో మాకు తెలుసు. ఇప్పుడు నాకు జ్ఞానోదయం కలిగింది. అందుకే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెబుతున్నాను. ఇది నేను చేసిన దారుణ తప్పుని సరిచేసుకునేదానికి దేవుడు ఇచ్చిన ఆలోచనగా భావిస్తున్నాను. 40ఏళ్ల స్నేహితుడిగా ఉండడమే కాకుండా ఓ ఎంఎల్‌ఏగా ఎంతో గౌరవంగా నిత్యం మా ఇంటికి వచ్చి నన్ను గౌరవించిన స్నేహశీలి నిజమైన స్నేహానికి మారుపేరు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విషయంలో నేను చేసింది దారుణమైన తప్పు.

మీ కష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం..!

- ❍మెట్ట ప్రాంతాల్లో బృందం పర్యటన
- ❍రైతులు, అధికారులతో ప్రత్యేక సమావేశం
- ❍22 వేల ఎకరాల్లో పంట నష్టం అధికారుల నివేదిక



కొండాపురంలో రైతులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

" మీ కష్టాన్ని, నష్టాన్ని చూస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం అందిస్తాం " అని కేంద్ర బృందం రైతులకు భరోసా ఇచ్చింది. బుధవారం నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాల్లో బృంద సభ్యులు పర్యటించారు. తొలుత నగరంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన అధికారిక సమావేశంలో మాట్లాడారు. ఫొటో ఎగ్జిబిషన్ తిలకించారు అధికారులను అడిగి వర్షాభావం, ఎండిన పంటలు, రైతులు నష్టపోయిన పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నుంచి ఉదయగిరి, కలిగిరి, కొండాపురం మండలాల్లో పర్యటించింది. అనంతరం కేంద్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్, కేంద్ర కరువు బృందం సభ్యులు సందీప్ శర్మ తన బృందంతో కలిసి రైతులతో మాట్లాడారు. తొలుత కలిగిరి మండలంలోని గంగిరెడ్డిపాలెంలో కరువు వల్ల దెబ్బతిన్న మినుము పంట పొలాలను పరిశీలించారు. అనంతరం కలిగిరి మండలంలోని కలిగిరి, తెల్లపాడు గ్రామ సచివాలయాల్లో పంట నష్టపోయిన రైతులతో ముఖాముఖి నిర్వహించారు. తదుపరి కొండాపురం మండలం, గొట్టిగుండాల గ్రామ సచివాలయంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు గ్రామాల్లో రబీ సీజన్‌లో వర్షాలు లేక వేసిన పంటలు ఎండిపోయి నష్టపోయా మన్నారు .గ్రామాల్లో తాగునీరు, పశువులకు తాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. పంట పొలాల్లో బోర్లు ఎండుతున్నా యన్నారు. పంటల సాగు కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి నీరు అందించామని తెలిపారు. కరువు వల్ల బాగా నష్టపోయామని, ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి తమను ఆదుకోవాలని రైతులు ఈ సందర్భంగా కేంద్ర బృంద సభ్యులకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర బృంద సభ్యులు కరువు వల్ల జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. బృందంలో కేంద్ర కరువు బృంద సభ్యులు మన్నుజీ ఉపాధ్యాయ్, మదన్ మోహన్ మౌర్య అనురాధ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి. సత్యవాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటరమణ, ఉద్యానవన శాఖ అధికారి దీపిక, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్ వీర శేఖర్ తదితరులు అధికారులు వెంట ఉన్నారు. అంతకు ముందు ఉదయం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో కలెక్టర్ హరినారాయణన్ జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేయాలని కేంద్ర కరువు బృంద సభ్యులను కలెక్టర్ ఎం హరినారాయణన్ కోరారు. జిల్లాలో కరువు పరిస్థితులను అంచనా వేయడానికి విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులు మన్ను జి ఉపాధ్యాయ్, ఎస్‌సి కష్యప్, మదన్ మోహన్ మౌర్య, బి అనురాధలతో . ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కేంద్ర బృంద సభ్యులకు వివరించారు. . ఈ పది మండలాల్లో 7156మంది రైతులకు చెందిన 9053.21 (22,632 ఎకరాలు) హెక్టార్లలో వరి, శనగలు, వేరుశనగ, మినుములు, చిరుధాన్యాలు మొదలగు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారు, వీరిని ఆదుకునేందుకు 849.25 లక్షలతో ఇన్‌పుట్ సబ్సిడీ అంచనాలను కేంద్ర బృందానికి కలెక్టర్ వివరించారు. జిల్లాలోని 10 కరువు మండలాల్లో వ్యవసాయం, రూరల్ వాటర్ సప్లయ్, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి రైతులను ఆదుకునేందుకు రూ.1335.69 లక్షల మేర నిధులు అవసరమని కలెక్టర్ కేంద్ర బృందసభ్యులకు వివరించారు. జిల్లాలో వర్షాలు చెరువు ముదురుగానే కురుస్తున్నాయని, రానున్న రెండు నెలలు ఇదే పరిస్థితి ఉంటే మెట్ట ప్రాంతాల్లో తాగు, సాగు నీటికి ఇబ్బంది కలుగుతుందని, ట్యాంకర్ల ద్వారా తాగునీటిని చేయాల్సి వస్తుందని చెప్పారు. ఈ పరిస్థితులను దృష్టిలో జిల్లాకు నిధులు మంజూరు చేయించేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కేంద్ర బృంద సభ్యులను కలెక్టర్ కోరారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు :రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం పెన్షనర్ల దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించాలని రరాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ అధ్యక్షులు ఎస్‌ఎం గౌస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి నోచు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ జిల్లా కోశాధికారి హజరత్తయ్య జూన్ నెల ఆర్థిక నివేదికను సభకు సమర్పించారు. ప్రధాన కార్యదర్శి ఎస్‌పివిఎన్ మూర్తి మట్లాడుతూ 12వ పిఆర్‌సి కమిషనర్ రిజైన్ చేసినందున 12వ పిఆర్‌సి తిరిగి మళ్లీ మొదటికి వచ్చిందన్నారు. కమ్యూటేషన్ రికవరీ పిరియడ్ 12 ఏళ్లకు తగ్గించాల్సి ఉందని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టరు రాజేశేఖర్ 'ఐ' కేర్ హాస్పిటల్స్ యాజమాన్యం సౌజన్యంతో వైద్య బృందం ఉచిత నేత్ర శిబిరం నిర్వహించారు.జిల్లా కమిటీ వైస్ ప్రసిడెంట్ ఎం.మస్తానయ్య, వి. రవీంద్రనాద్, షేక్ ఖాశీం, పొదలకూరు అధ్యక్షులు కె. కోటేశ్వరరావు, ఆత్మకూరు యూనిట్ కార్యదర్శి సుధాకర్, సంయుక్త కార్యదర్శి కె.సుబ్బారావు, వెంకట స్వామి, భాస్కర్ సింగ్, ఖాజారసూల్ మాట్లాడారు.



'పది' విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి -నెల్లూరు :'పది' పరీక్షల్లో ప్రతిభను కనపరిచిన రామయ్య బడి విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గత 19 ఏళ్లుగా రామయ్య బడి హైస్కూల్లో ఎస్ఎస్‌సి టాపర్స్‌కు పోలీసు శాఖ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ యడ్ల సతీష్ కుమార్ క్రమం తప్పకుండా ప్రోత్సాహక నగదు–బహుమతిని అందజేస్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది 10 పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. 562 మార్కుల సాధించిన పి. లతీష్, 560 మార్కులు సాధించిన యు. మేఘన, 554 మార్కులు సాధించిన కె. శ్రీనాథ్ లకు రు. 6000/– అందజేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఈ. వేదమూర్తి , ఉపాధ్యాయులు కమతం సుబ్బారావు, తోట మధు మోహన్, కళ్యాణం విజయలక్ష్మి, మల్లికార్జున, రియాజ్ సమక్షంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధా నోపాధ్యాయులు సతీష్ అభినందించారు. పాఠశాలకు స్థానికులు మంచికల పాటి రాంప్రసాద్ సింగ్ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం టాపర్స్ కు రూ. 5000 అందజేశారు.

పర్వతారోహణ శిబిరానికి విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు :పర్వతారోహణలో ప్రతభ కనబరిచి జాతీయ స్థాయి ఎవరెస్టు బేస్ క్యాంపునకు ఎంపికైన ఓ బధిర విద్యార్థి వైనమిది. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ఈ బధిర విద్యార్థి సాధించిన ఘనత గురించి సేకరించిన మేరకు వివరాలిలా వున్నాయి. తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువు తున్న కె. ప్రసాద్ అనే భధిర విద్యార్థి జాతీయ స్థాయి ఎవరెస్టు బేస్ క్యాం పునకు ఎంపికయ్యాడు. ఈ నెల 7 నుంచి 11 వ తేదీ వరకు గండి కోట లో జరిగిన అడ్వెంచర్స్ లో హై కింగ్, ట్రెక్కింగ్, జూ మరింగ్ లో ఈ మూగ విద్యార్థి ప్రసాద్ అత్యంత ప్రతిభ ను ప్రదర్శించారు. దీంతో జూలై నెలలో జాతీయస్థాయి లడక్ లోని ఎవరెస్టు బేస్ క్యాంపునకు ప్రసాద్ ఎంపికయ్యాడు. ఈ సందర్భాన్ని పురస్కరించు కొని పాఠశాల ప్రధానో పాధ్యాయులు రియాజ్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ బధిర విద్యార్థి ప్రసాద్ కు పాఠశా ల స్థాయిలో ప్రత్యేక ఉపాధ్యాయు లు బొనిగల రామ చంద్రయ్య, రాష్ట్ర స్థాయిలో శంకర్, కవితలు కోచ్ లు గా వ్యవహారించారు. ప్రత్యేక ఉపాధ్యా యులు రామ చంద్రయ్య మాట్లాడుతూ దివ్యాం గులకు అవ కాశాలు కల్పించినట్లయితే ఎంతటి అవరోధాలనైనా అధికమించగలరని తెలిపారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

ఎంఎల్ఎ 'ఇంటూరి'కి అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు :ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును బుధవారం పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు పట్టణ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాలల నిర్వాహకులు ఎంఎల్ఎను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉలవపాడులోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అధికారులు, పూజారులు నాగేశ్వరరా వుని కలిసి స్వామివారి చిత్రపటంతో పాటు ఆశీర్వచనాలు అందజేశారు.



సీజనల్ వ్యాధులపై అప్రమత్తం..

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : వర్షాకాలం ప్రారంభమైందని నగర వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇన్‌ఛార్జి కమిషనర్ శర్మద తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ ఇంజినీరింగ్, ప్రజారోగ్యం విభాగాల అధికారులు, సచివాలయం వివిధ విభాగాల కార్యదర్శులతో "వెక్టార్ బోర్న్ డీసీజ్" అంశంపై సమీక్ష సమావేశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులైన వెక్టార్ బోర్న్ డీసీజ్, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, బోధకాలు, మెదడు వాపుతో పాటు ఇతర వ్యాధులను అరికట్టడానికి ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపడతా మన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఇళ్ల చుట్టూ, ప్రాంగణాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకునే విధంగా గృహాల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. దీని కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించా లన్నారు. ఇంజినీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్ మాట్లాడుతూ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ల నుంచి సరఫరా అవుతున్న తాగునీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నాఉ. క్రమం తప్పకుండా సంబంధిత సచివాలయం కార్యదర్శులు తాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి, నివేదికలను ఉన్నతా ధికారులకు అందించాలన్నారు. సిటీ ప్లానర్ దేవీ కుమారి మాట్లాడుతూ నూతన భవన నిర్మాణాల వద్ద తీసిన గుంటలలో నీరు నిల్వ చేరకుండా యజమానులకు సూచించాలని కోరారు. అర్బన్ ఫామిలీ వెల్ఫేర్ అధికారి జిజియా బాయి మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం దోమల నివారణ కోసం డ్రై డే నిర్వహించి, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నాఉ. వివిధ అంశాలపై సచివాలయం కార్యదర్శుల సందేహాలను డిప్యూటి కమిషనర్ చెన్నుడు నివత్తి చేశారు. సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, శానిటేషన్ విభాగం అధికారులు, సచివాలయం అమెనిటీస్, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఉన్నతాధికారులు

విద్యార్థులకు కిట్లు పంపిణీ


ప్రజాశక్తి-గుడ్లూరు :మండలంలోని కర్లపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు సాలిపేట పంచాయతీ ప్రెసిడెంట్ చాపల రమణయ్య స్టూడెంట్ కిడ్స్ బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు. కిడ్స్‌లో విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలు ,పెన్నులు ,స్కేలు, అట్ట సుమారు రూ. 5000 విలువైన వస్తువులు ఉదారంగా అందజేశారు. ఎంఇఒలు కె శ్రీనివాసులు, గోవర్ధన పాల్గొని సర్పంచిని అభినందించారు. మొత్తం 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్వరూపానందస్వామికి ప్రభుత్వ సెక్యూరిటీ తొలగించాలి

ప్రజాశక్తి-కందుకూరు : రూ. లక్షల్లో చందాలు వసూలు చేసుకుని మోసంచేసే దొంగ స్వాములకు ప్రభుత్వం ప్రజాధనంతో సెక్యూటిరీ కల్పించటం సిగ్గుచేటని ఎపి హేతువాద సంఘ అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య ఒ ప్రకటనలో తెలిపారు. భూఅక్రమణదారుడు , దొంగస్వామి అయిన స్వరుపానందకు జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత సెక్యూరిటీ ఏర్పాటు చేశారని, విశాఖపట్నం వద్ద రూ. కోట్లు విలువ చేసే భూమిని జిఒ నంబరు 48తో ఆయనకు తయారుచేసి ధారాదత్తం చేశాడన్నారు. ఇప్పుడు చంద్రబాబుకు సిఎం కావడంతో ఆయనకు భజనం చేయడం మొదలుపెట్టాడన్నాడు. తక్షణమె ప్రభుత్వం స్వరూపానందకు ఇచ్చిన సెక్యూరిటీని రద్దు చేయాలన్నారు. విశాఖలో ఇచ్చిన భూమికి సంబందించిన జిఒ నెంబర్ 48ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న పొగాకు బోర్డు వేలంకేంద్రం – 27 నిర్వహణ అధికారి కె రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పొగాకు రైతులు, బోర్డు సిబ్బంది బయ్యర్ల సహకారంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాలుడు షేక్ అర్మాన్‌కు అండగా రూ. 51,111 లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బోర్డు సూపరిండెంట్ రాజగోపాల్ రెడ్డి తో పాటు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు గుమ్మ వెంకటరావు, కేశవ గారు,పోలయ్య , రమేష్ , రైతు నాయకులు ఇంటూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

'శ్రీ గాయత్రి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు :డిగ్రీ 5 సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ గాయత్రి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబిచారు. బిసిఎ విభాగంలో మేడిద శిరీష 91శాతంతో కాలేజీ ఫస్ట్ , కొత్తమాసు గీతిక లక్ష్మీ కమలాశ్రీ 89శాతంతో కాలేజీ సెకండ్.బికాం కంప్యూటర్స్ విభాగంలో కుంచాల సుష్మ 89శాతంతో కాలేజీ ఫస్ట్‌లో నిలిచారు. షేక్ ఆసియా 88శాతంతోకాలేజీ సెకండ్ బికాం జనరల్ విభాగంలో భాగంలో తల తోటి దివ్య 73శాతంతో కాలేజీ ఫస్ట్ నిలిచింది. బిఎ విభాగంలో బిల్లా మహేష్ 80శాతంతో కాలేజీ ఫస్ట్ , బీకాం విభాగంలో 96శాతం పాస్ పర్సంటేజ్, బీకాం జనరల్ విభాగంలో 95శాతం పాస్ పర్సంటేజ్, బిసిఎవిభాగంలో 90శాతం బిఎ విభాగంలో 94శాతం తో అద్భుత ఫలితాలను సాధించారు. అద్భుత ఫలితాలు సాధించినటువంటి విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ సిహెచ్. రామకష్ణారావు , కళాశాల డైరెక్టర్ సిహెచ్. భరద్వాజ్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి. గీతా శ్రీనివాస రావు అభినందనలు తెలిపారు.

బదిలీలకు అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఉమ్మడి నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో 2022 లో భాగంగా కొత్తగా ఏర్పాటైన తిరుపతి జిల్లాకు అర్ధాంతరంగా బదలాయించిన ఆరోగ్యశాఖ అధికారులు తమకు త్వరలోజరిగే సాధారణ బదిలీల్లో(2024)లో జిల్లాకు వచ్చేందుకు అవకాశం కల్పించాలని పలువురు ఉద్యోగులు కోరారు. బుధవారం ఎపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌ను కలిసిన పలువురు ఉద్యోగులు తమ సమస్యను ప్రజా ప్రతి నిధులకు, ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.. ఎపి హంస (ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు ప్రభుత్వ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

'సోమిరెడ్డి' విజయంపై హర్షం

టెంకాయిలు కొట్టి అభిమానం చాటుకున్న అభిమాని

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సార్వత్రిక ఎన్నికల్లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి గెలవా లని ఓ అభిమాని ఆకాంక్షిస్తూ మొక్కుకున్న మొక్కును బుధ వారం తీర్చుకొన్నా రు. ఈ ఎన్నికల్లో తన అభిమాని చంద్రమోహన్ రెడ్డి గెలిస్తే 12 వందల కొబ్బరికాయలలో కొడుతానని మండలంలోని మాచర్లవారి పాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పొన్నలూరు కోటారెడ్డి మొక్కు కొన్నారు.. సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలుపొందారు. ఈ నేపథ్యంలో బుధవారం కోటారెడ్డి చంద్రమో హన్ రెడ్డిని తమ గ్రామా నికి ఆహ్వా నించి నక్కవారిపాలెం గ్రామంలో ప్ర సిద్ధి చెం దిన శ్రీ అమత లింగేశ్వర స్వామి ఆలయంలో 12 వం దల కొ బ్బరికాయలను కొట్టి తన మొక్కు తీర్చుకొన్నా రు. ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్స వా లలో సర్వేపల్లి నియోజకవర్గం శాస న సభ్యులు సో మిరెడ్డి చంద్రమోహా న్ రెడ్డి పాల్గొన్నారు. చంద్రమోహన్ రెడ్డి కుటుంబ సమేతంగాస్వామి వారిని భక్తిశ్రద్ధలతో ద ర్శించుకున్నారు. సోమిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో తనకు 400 మె జారిటీ రావడం ఎం తో సంతోషంగా వుందని తెలిపారు. స్థానిక తన విజ యాన్ని ఆశిస్తూ భగవంతుడికి మొక్కుకొన్న నాయకులు కోటారెడ్డి, ఆయన తండ్రి ఆదిశేషారెడ్డి తనకు ఎంతో ఆత్మీయులని పేర్కొన్నారు. తన విజయం కోసం పని చే సిన, టిడిపి నేతలు, కార్యకర్తల కషిని చం ద్రమోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినం దించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సన్నా రె డ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సు రేంద్ర, స్థానిక మైనారిటీ నేత షఫీ, ప్రధాన కార్యదర్శి ము త్యాల శ్రీనివా సులు, ఎంపిటీసీ కొణతం రఘు బా బు, మన్నెం మధు సూదన్ గౌడ్, మ న్నెం జితేంద్ర గౌడ్, అంతటి శ్రీనాథ్, కిరణ్ ఉన్నారు.



ప్రజా కళాకారుడు బాబుకు నివాళి

నెల్లూరు :రాష్ట్ర స్థాయి ప్రజా కళాకారుడు షేక్ బాబుకు పలువురు కళాకారులు, ప్రజానాట్యమండలి, యువజన సంఘాల నాయకులు ఘన నివాళి అర్పించారు. బుధవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రజా కళాకారుడు షేక్ బాబు సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాకారుడు షేక్ బాబు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నిర్వహిం చిన సభా కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనీల్ మాట్లాడు తూ షేక్ బాబు సుందరయ్య కళాజాత, శ్రీ శ్రీ శత జయంతి కళాజాత, జనం కోసం తదితర కళాజాత లలో కళాకారుడిగా పాల్గొని సేవలందించారని కొనియాడారు. గాది సుబ్బారెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో మంచి నైపుణ్యం కలిగిన కళాకారుడిగా గుర్తింపు పొందిన వాడు షేక్ బాబు అన్నారు. పలువరు షేక్ బాబుతో తమకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మిగిలిన తమ అనుబంధాన్ని గుర్తు చేసు కున్నారు. సభకు సీనియర్ నాయకుడు విజయకుమార్ అధ్యక్షులుగా వ్యవహరించారు. సూర్యాపేట నుండి ఆలి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య.వేణు.దామరమడుగు నుంచి రత్తయ్య, కన్నయ్య.రఫీ.రాగి రమణయ్య.మోహన్ పాల్గొన్నారు



షేక్ బాబు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

రైతులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని ఓగూరులో పిఎం కిసాన్ 17వ విడత నిధుల విడుదల కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి.అనసూయ మాట్లా డుతూ ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఏడాదికి మూడు విడతలు నేరుగా రైతుల ఖాతాలోకి జమ అవుతుందని తెలిపారు. 17వ విడతగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రూ 2000 నగదు బదలీ చేశారన్నారు. ఇంకా మండల వ్యవసాయాధికారి వి రాము మండల రిసోర్స్ అధికారిని డి .ధనమ్మ మాట్లాడారు. ఎంపిటిసి అల్లం.రాధయ్య చేతుల మీదుగా 21రకాల ధాన్యాల కిట్ మరియు జనుములు రైతులకు రాయితీ పై పంపిణీ చేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కె. శరత్ కుమార్, పశు సంవార్థక సహాయకులు షేక్ షాజహాన్, ప్రకతి వ్యవసాయ క్షేత్ర స్థాయి డివిజనల్ మోడల్ మేకర్స్ పిడికిటి మాధవ, చల్లా రాజ ఉన్నారు.

'ఒవెల్' ఐ.ఎ.ఎస్ అకాడమీ నూతన బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ :ఓవెల్ నింగ్ ఇనిషియేషన్స్ ఆధ్వర్యంలో ఓవెల్ ఐ.ఎ.ఎస్ అకాడమీ నూతన బ్రాంచ్ ను బుధవారం నెల్లూరు నగరంలోని మద్రాస్ బస్టాండ్ సమీపంలో ప్రారంభించారు. నెల్లూరు గ్రామీణ డీఎస్పీ ఆంజనేయ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఓవెల్ స్కూల్ గ్రూప్ చైర్మన్ వేణు జనరల్ మేనేజర్ మహదేవ్ ఈ. డి. బాలు ప్రిన్సిపాల్ వెంకటకష్ణయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు. డిఎస్‌పి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఒవెల్ ఐ.ఎ.ఎస్ అకాడమీ స్థాపించి తద్వారా అది తక్కువ ఫీజులతో అత్యంత శిక్షణతో ఎంతో మంది విద్యార్థులను గొప్ప ఆఫీసర్లుగా తీర్చిదిద్దుతూ గొప్ప ప్రయత్నం చేసు_న్నారని ఓవెల్ గ్రూప్పును కొనియారారు. ఓవెల్ గ్రూప్ చైర్మన్ వేణు మాట్లాడుతూ తమ విద్యా సంస్థల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ కాలం విలువను పోటీ తత్వాలను గూర్చి తెలియజేయడం మేకాక వీటిని సరిగ్గా ఉపయోగించుకుంటే ప్రతి ఒక్కరు ఎంతో గొప్ప స్థానానికి వెళ్తారని ఆయన తెలిపారు.



మలేరియా నివారణపై అవగాహన

ప్రజాశక్తి-సీతారామపురం

మలేరియా నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ వైద్యాధికారిని ఎ.స్వప్న రెడ్డి పేర్కొన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా బుధవారం సీతారామపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిబద్ధతతో పాటించాలని, ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు వాడి పారేసిన టైర్లు పూల కుండీలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలన్నారు. పై జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ ,చికెన్ గున్యా బారిన పడకుండా సురక్షితంగా ఉండవచ్చన్నారు. రాత్రి నిద్ర సమయంలో దోమతెరలు వాడాలని శరీరాన్ని పూర్తిగా కప్పి ఉండే లేత రంగు దుస్తులు ధరించాలన్నారు.అనంతరం సీతారామపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పిల్లలకు కీటక జనిత వ్యాధులు పైన అవగాహన కల్పించి దోమలు అభివద్ధి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.కార్యక్రమంలో ఉదయగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషాద్, సిబ్బంది షేక్ రియాజ్, భోగ్యం వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్స్, ఎఎన్ఎంలు, ఆశా వలంటీర్లు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ 'కావ్య'కు అభినందనలు

ప్రజాశక్తి-కావలి:కావలి ఎమ్మెల్యేగా కావలి చరిత్రలో లేనటువంటి అఖండ మెజారిటీతో గెలిచిన కావ్య కృష్ణారెడ్డిని ఏల్చూరి రవి ఆధ్వర్యంలో వస్త్ర వ్యాపారులు మర్యాదపూర్వకం గా కలిసి దుస్సాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నవోదయ, శుభోదయ, వస్త్ర మార్కెట్ వ్యాపారులు ఏల్చూరి రవి, సురేంద్ర శ్రావణ్, నరసింహ, స్వామి ,ప్రసాద్, సుబ్రహ్మణ్యం, సురేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, శ్రీకాంత్ దంపతులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న వస్త్ర వ్యాపారులు

ప్రజాశక్తి-కావలి.

భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా విజయం సాధించి కావలి చరిత్రను తిరగరాసిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పెద్ద ఎత్తున విచ్చేస్తున్న ప్రజలు, టీడీపీ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బొకేలు, శాలువాలు, పూల మాలలు వద్దని, కేవలం ప్రేమతో రావాలని తెలియజేయడంతో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించాలని, వారి మన్ననలు పొందాలని కోరారు.

ప్రజాశక్తి-కావలి.

కావలి నియోజకవర్గ ఎంఎల్ఏను పలువురు కలిసి అభినందనలు చెప్పేందుకు వచ్చారు. విద్యాలయాలు, వసతి గృహాలు, బోధన విషయాల సమస్యలపై ఆరా, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తేవాలంటూ ఉపాధ్యాయ వర్గాలకు కష్ణారెడ్డి సూచించారు.

విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని పెద్దిరెడ్డిపల్లి, వరికుంటపాడు జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నుంచి సరఫరా అయిన విద్యాసామగ్రిని బుధవారం మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జెడ్పిటిసి రావేల నాగేంద్ర, మాజీ మండల కన్వీనర్ వెంకయ్యలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చదువుకోవాలంటే పేదరికంతో చదవలేక మానేసిన రోజులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగు, సమ దుస్తులు వంటి విద్యా సామగ్రిని ఉచితంగా అందజేస్తుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ సావుద్దీన్, సర్పంచి దిలీప్, బాల గురువారెడ్డి, ముజే లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ యాదవ్, కామేపల్లి వెంకటరత్నం, మాధవ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఉపాధ్యాయుల సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా ఏపీటీఎఫ్ పనిచేస్తుందని జిల్లా కార్యదర్శి డి. మాల్యాద్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, గణేశ్వరపురం, రామదేవులపాడు, కనియంపాడు, జడదేవి, వరికుంటపాడు తదితర పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి బుధవారం సభ్యత్వ నమోదు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పిఆర్సిలో తీవ్ర అన్యాయం చేసినప్పుడు ముందుగా ఉద్యమానికి పిలుపునిచ్చిన సంఘం ఏపీటీఎఫ్ అని తెలియజేశారు కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శితో టి.బాలకృష్ణ, ఎం. జిలాని బాషా, పి.మాల్యాద్రి, ఎం తిరుపతయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, అహ్మద్ తదితరులున్నారు.



సభ్యత్వాలు నమోదు చేస్తున్న దృశ్యం

సచివాలయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు:మండలంలోని తూర్పు బోయి మడుగుల సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలను సమానంగా అందజేస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకే సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ప్రజలంతా అపారమైన నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని, వారందరికీ సముషిత స్థానం కల్పించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చూస్తారన్నారు. కార్యక్రమంలో మాగంటి మాలకొండయ్య, పావులూరి పుల్లయ్య, చల్ల గొలుసు బాలరాజు, నారాయణ, నాగేశ్వరరావు, నరేంద్ర, కొండయ్య, మదన్, అజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



విద్యా సామగ్రి అందజేత


ప్రజాశక్తి-కోవూరు:అక్షరం విద్యార్థుల ఉన్నతకి దారి దీపమని మండల విద్యాశాఖాధికారులు ఎం. దిలీప్ కుమార్, పి.వి. రత్నంలు అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు తిరుపతికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సి.అయ్యప్ప చరణ్ రెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం వాసి దొడ్ల కోదండ రామిరెడ్డి అందజేసిన విద్యా సామగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు అందజేసిన సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకొని భావి జీవితానికి బాటలు వేసుకోవాలన్నారు. నాణ్యమైన విద్య,పౌష్టికాహారం, గ్రంథాలయ వినియోగం, డిజిటల్ బోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమవు తుందన్నారు. కథలతో మానసిక వికాసం, ఆటలతో శారీరక దారుఢ్యం ద్వారా సమగ్రాభివృద్ధి జరుగుతుందన్నారు. ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.



విద్యాసామగ్రిని అందజేస్తున్న దృశ్యం

'నేను బడికి పోతా' కార్యక్రమం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, కొండ బిట్రగుంట గ్రామం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దులూరి ప్రసాదరావు ఆధ్వర్యంలో నేను బడికి పోతా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ 1 పి.ఎల్. నరసింహారావు ,ఎంఇఒ2 ఎం.జయమ్మ హాజరై గ్రామస్తులకు అవగాహన కలిగించేందుకు విద్యార్థులచే నినాదాలు పలికిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ బడి ఈడు గల పిల్లలందరూ పాఠశాలలో చేరాలని కొండ బిట్రగుంట హ్యాబిటేషన్లో 11 మంది విద్యార్థులను బడిలో చేర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ బిట్రగుంట పాఠశాలల విద్యార్థులు హెచ్ఎం ప్రసాదరావు, ఉపాధ్యాయులు డేగా. విజిత,పెరుమాళ్ళు, అంకారావు, శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆకాశాన్నంటిన టమోటా ధర..

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మార్కెట్లలో నాణ్యమైన మొదటి రకం టమోటా ధర రూ. రూ.80-90 వరకు పలుకుతోంది.రెండో రకం టమాటాను రూ.60-70కి అమ్ముతున్నారు. అటు హోల్‌సేల్ మార్కెట్లలో రూ.120కి మూడు కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. మరోవైపు ఉల్లిపాయల ధర కూడా భారీగా పెరిగింది. కేజీ ఉల్లి రేట్ రూ.50-60 పలుకుతోంది. టమోటా, ఉల్లి రేట్లతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు.దేశంలో ఉల్లి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి.కొద్దిరోజులు పెరుగుతున్న ఉల్లి ధరలు.. కొనేముందే కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఉల్లి సరఫరా తక్కువగా ఉండటమేనని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.దేశంలో ఉల్లిని ఉత్పత్తి చేసే అగ్రగామి రాష్ట్రమైన మహారాష్ట్రలో కరువు వంటి పరిస్థితుల కారణంగా ఉత్పత్తిలో లోటు ఉందని చెబుతున్నారు. దీంతో దేశంలో గత రెండు వారాలలో ఉల్లి ధరలు 30 నుంచి 50 శాతం పెరిగాయి. ఈ క్రమంలోనే కొందరు వ్యాపారులు ఉల్లిని నిల్వ చేసి.. ధరలు మరింతగా పెరిగేలా చేస్తున్నారని, అలా ధరలు పెరిగిన తర్వాత అమ్ముకోవాలని చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ధరల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలనే డిమాండ్ వినిపిస్తోంది. నెల్లూరులో ఉల్లిపాయల ధరల విషయానికి వస్తే.. రిటైల్ ధర సుమారు 25 శాతం, హోల్‌సేల్ ధర 15 శాతం పెరిగింది. ఏడాది క్రితం ఉల్లి రిటైల్ ధరలు కిలో రూ. 20 ఉండగా.. హోల్‌సేల్ ధర క్వింటాల్‌కు రూ.1,581.97గా ఉంది. ప్రస్తుతం రిటైల్ ధరలు కిలోకు రూ. 40 నుంచి రూ. 50 మధ్య ఉంది.నెల క్రితం ఉల్లి కిలో ధర రూ.20 నుంచి రూ.30 వరకు ఉంది. నెల రోజుల వ్యవధిలోనే ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. జూన్ అందులో ముస్లిముల పండగ నేపథ్యంలో ఉల్లిపాయలకు దేశీయంగా భారీ డిమాండ్ ఉందని వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు సెప్టెంబరు, అక్టోబరు వరకు కొత్త ఖరీఫ్ పంట చేతికి వచ్చే అవకాశం లేకపోవడంతో ఉల్లి కిలో రూ.50 నుంచి రూ.60 దాటవచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇక, దేశంలోని ఉల్లిలో 42 శాతానికి పైగా ఉత్పత్తి చేసే మహారాష్ట్ర.. తీవ్రమైన కరువు పరిస్థితుల కారణంగా ఉత్పత్తిలో 15 నుంచి 20 శాతం తగ్గుదలని చవిచూసింది. మహారాష్ట్రలోని 27 జిల్లాలలో 20 నుంచి 45 శాతం వరకు లోటు వర్షపాతాన్ని ఎదుర్కొన్నాయని గణంకాలు సూచిస్తున్నాయి.



నీటి కుంట పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రానికి సమీపంలో బొగలోడి కుంట చెరువు కట్ట బలోపేత పనిలో భాగంగా సెర్ప్ సంస్థ నీటి కుంట కట్టలు బలోపేతానికి స్థానిక ఉప సర్పంచ్ గంగవరపు చెన్నయ్య నాయుడు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. కట్ట పై ఉన్న చెట్లను తొలగించి కుంటను అభివృద్ధి చేసేందుకు సెర్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రకాష్ తెలిపారు. మెట్ట ప్రాంతాలలో అత్యల్ప వర్షపాతం వల్ల భూగర్భ జలాలు పడిపోయి రైతులు పంటలు పండించేందుకు వీలు లేకుండా పోయిందని నీటి గుంటలు ఏర్పాటు చేసుకోవడంతో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. నీరు నిల్వ ఉండడంతో జంతువులు పశుపక్షాదులు దాని తీర్చుకుంటా యన్నారు. బుధవారం గ్రామస్తుల ప్రోద్బలంతో పంచాయతీ అనుమతులతో పనులు మొదలుపెట్టామన్నారు.ఇందులో భాగంగా కంధకాలు, రైతు వారి కుంటలు, మినీ పర్కులేషన్ ట్యాంకులు చేయడానికి సెర్ప్ ఆర్గనైజేషన్ ముందుకు వచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ధనుంజయ్,,టిడిపి నాయకులు వెంకట చౌదరి, పుల్లయ్యనాయుడు నాయబ్ రసూల్,మాలపాటి వెంకటేశ్వర్లు,, మేదరమెట్ల ప్రసాద్, వెలుగొండయ్య, ప్రసాద్, రత్నయ్య, పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై జాగ్రత్తలు

ప్రజాశక్తి-కావలి.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిట్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ -19 గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో నెల్లూరు జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ "ప్రదీప్ " ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలన్నారు. రూపాయి ఎటిఎం కార్డు తీసుకోవాలి, అలానే ప్రతి కుటుంబంలో బీమా పథకాలు కలిగి ఉండాలని, డిజిటల్పేమెంట్స్ ఆన్లైన్ మోసాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజనేయులు, అశోక్ కుమార్, పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. పై కార్యక్రమంలో కావలి కెనరా బ్యాంక్ మేనేజర్ " నరేష్ " బాబురావు, సతీష్, గవర్నమెంట్ పాలి టెక్నిక్ ప్రిన్సిపల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ "ప్రదీప్

BEFORE THE III ADDITIONAL DISTRICT JUDGE :: NELLORE
G.O.P.No. 323/2024

(In the matter of the Estate of Minor **Mihika Murthi** daughter of **Madala Chandana** her Mother and Natural Guardian, Hindu aged about 43 Years resident of Flat No.405, M.V.V's Court Yard, Madhapur, K V Ranga Reddy Dt., Telangana - 500081)

(Petition for permission to sell the property of the minor)

Between :

Mihika Murthi being minor represented by Her Mother and Natural Guardian **Madala Chandana,** Hindu aged about 43 Years resident of Flat No 405, M.V.V's Court Yard ,Madhapur , K V Ranga Reddy Dt. Telangana-500081 … Petitioner

And

NIL … Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున, పిటిషనరుకు కుమార్తె అయిన మిహిక మూర్తి మైనరు అయినందున, మైనరు పేరిట ఉన్న ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులను మైనరు తరపు ఇతరులకు విక్రయించి వచ్చిన మొత్తములను మైనరు పేరిట కోర్టు వారు నిర్ణయించిన ఏదైనా జాతీయ బ్యాంకులో ఫిక్సిడ్ డిపాజిట్ చేయుటకు అనుమతి కోరుతూ మైనరుకు తల్లి / గార్డియన్ (పిటిషనరు) పై తెలిపిన కోర్టులో **G.O.P.No.323/ 2024** ను దాఖలు చేసి యున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే03-07-2024** దిన **ఉదయం 10:30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SHEDULE OF PROPERTY

SPSR Nellore District,Gudur Registration, Podalakur Sub Registration within the limits of Chejerla Mandal, East KambhampaduPanchayath, East Kambhampadu Village H/O of Kotitheertham Village Dry Land as per Revenue Records.

ITEM No.1

Sl No	Khata No	Survey No	Full extent	Enjoyment Extent	Settlement Extent
1	Old 738 New 1253	Old 386-5/1 New 386-5/1A	Ac 2.40 cents	Ac 2.40 cents	Ac 1.59 cents

Bounded by : EAST: Land belonging to AnnaluruChennaiah, **SOUTH:** Land belonging to Chappidi Suryanarayana, **WEST:** Land belonging to Kommi Uma Mahesswara Chowdry, **NORTH:** Land belonging to Nelakonda Chennamma, Within the above said boundaries an extent of **Ac.1. 59 Cents** of dry land with all easement rights.

ITEM No.2

SPSR Nellore District,Gudur Registration, Podalakur Sub Registration within the limits of Chejerla Mandal, East KambhampaduPanchayath, East Kambhampadu Village H/O of Kotitheertham Village Dry Land as per Revenue Records.

Sl No	Khata No	Survey No	Full extent	Enjoyment Extent	Settlement Extent
1	Old 738 New 1253	350-1A	Ac 2.53 cents	Ac 2.53 cents	Ac 2.53 cents
2	Old 738 New 1253	360-7	Ac 3.09 cents	Ac 3.09 cents	Ac 2.09 cents
3	Old 738 New 1253	363-3	Ac 0.31 cents	Ac 0.31 cents	Ac 0.31 cents
4	Old 738 New 1253	363-7	Ac 0.74 cents	Ac 0.74 cents	Ac 0.74 cents
				Total	Ac 5.67 Cents

Bounded by: EAST: Land belonging to Katta Obaiah, **SOUTH:** Land belonging to Nelakonda Subbaiah & others, **WEST:** Land belonging to Annaluru Prakasham, **NORTH:** Land belonging to Talla Papaiah, Within the above said boundaries an extent of **Ac 5.67 Cents** or 2.290 Hectors of dry land with all easement rights.

ITEM No.3

SPSR Nellore District,Gudur Registration, Podalakur Sub Registration within the limits of Chejerla Mandal, East KambhampaduPanchayath, East Kambhampadu Village H/O of Kotitheertham Village Dry Land as per Revenue Records.

ITEM NO 1

Sl No	Khata No	Survey No	Full extent	Enjoyment Extent	Settlement Extent
1	Old 738 New 1253	350-2	Ac 0.50 cents	Ac 0.50 cents	Ac 0.50 cents
2	Old 738 New 1253	358-7	Ac 0.56 cents	Ac 0.56 cents	Ac 0.56 cents
3	Old 738 New 1253	360-1	Ac 0.39 cents	Ac 0.39 cents	Ac 0.39 cents
4	Old 738 New 1253	360-3	Ac 0.48 cents	Ac 0.48 cents	Ac 0.48 cents
5	Old 738 New 1253	360-4	Ac 0.92 cents	Ac 0.92 cents	Ac 0.92 cents
6	Old 738 New 1258	360-6	Ac 0.20 cents	Ac 0.20 cents	Ac 0.20 cents
7	Old 738 New 1253	360-5	Ac 0.28 cents	Ac 0.28 cents	Ac 0.28 cents
8	Old 738 New 1253	362-5	Ac 1.23 cents	Ac 1.23 cents	Ac 1.23 cents
9	Old 738 New 1253	362-6	Ac 0.47 cents	Ac 0.47 cents	Ac 0.47 cents
10	Old 738 New 1253	362-10	Ac 1.70 cents	Ac 1.70 cents	Ac 1.70 cents
11	Old 738 New 1253	363-2	Ac 4.15 cents	Ac 4.15 cents	Ac 2.15 cents
12	Old 738 New 1253	363-5	Ac 0.87 cents	Ac 0.87 cents	Ac 0.87 cents
				Total	Ac 9.75 Cents

Bounded by: EAST: Land belonging to Annaluru Krishnaiah, **SOUTH:** Land belonging to VelruPitchaiah& others, **WEST:** Land belonging to AnnaluruChennaiah & others, **NORTH:** Land belonging to Nelakonda Obaiah & others, Within the above said boundaries an extent of **Ac 9.75 Cents** or 3.939 Hectors of dry land with all easement rights.

ITEM NO 4

Sl No	Khata No	Survey No	Full extent	Enjoyment Extent	Settlement Extent
1	Old 738 New 1253	Old 378 New 378-A	Ac 10.50 cents	Ac 10.50 cents	Ac 4.25 cents

Bounded by: EAST: Land belonging to Nelakonda Obaiah, **SOUTH:** Land belonging to Govt of A.P, **WEST:** Land belonging to Malleneni Ramaiah & others, **NORTH:** Land belonging to Kommi Ramesh Naidu & others. Within the above said boundaries an extent of Ac 4.25 Cents or 1.717 Hectors of dry land with all easement rights. Total extent of land covered by Item 1 to 4 of the above is **Ac 21.26 cents** or 8.589 Hectors of dry land with all easementary rights.

M.Ravindra Reddy, Bsc.,B.L.,
Advocate for the Petitioner, Nellore

బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్ సర్వీసులు

ప్రజాశక్తి-ఉదయగిరి

దుత్తలూరు మండలం, నర్రవాడ గ్రామంలో 23 నుంచి జరిగే వెంగమాంబ తల్లి పేరంటాల బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉదయగిరి ఆర్టీసీ డిపో తన కార్యాలయంలో సిబ్బందితో సమీక్షించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 నుండి జరుగు బ్రహ్మోత్సవాలకు ఉదయగిరి డిపో నుండి 25 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఉదయగిరి, బద్వేల్, పోరుమామిళ్ల, సీతారాంపురం గ్రామాల నుంచి ఈ బస్సులు నడుస్తాయన్నారు. భక్తులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి దైవ దర్శనం చేసుకోవాలన్నారు. అనంతరం సిబ్బందితో గతేడాదికన్నా భక్తులకు మెరుగైన బస్సు వసతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.



మాట్లాడుతున్న ఆర్‌టిసి డిఎం

తెలుగు టీచర్ మృతికి నివాళులు..

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు టీచర్ చింతగుంట మధుసూదన్ రెడ్డి మృతి చెందడం పై పలువురు ఉపాధ్యాయులు మిత్ర బృందం నివాళులు అర్పించారు. బుధవారం ఆయన స్వగ్రామమైన అనంతసాగరంలో గుండెపోటుతో మృతిచెందినట్లు సహచర ఉపాధ్యాయులు తెలిపారు. ఈయన మృతి పట్ల ఉపాధ్యాయ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఎంతోమంది విద్యార్థులకు ఆయన విద్యను నేర్పించి ఉన్నత శిఖరాలకు చేర్చారని గుర్తు చేసుకున్నారు. ఈ విషయంపై మిత్రబృందంతోపాటు విద్యార్థిని విద్యార్థులు కన్నీటి పరమయ్యారు. ఆయన మృతి ఉపాధ్యాయ వృత్తిలో తీరనిలోటని పలువురు కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు దైవం తోడుగా ఉండాలని తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-కావలి.

ప్రతి ఒక్క విద్యార్థీ మొక్కలు నాటాలని నెల్లూరు జిల్లా సమన్వయకర్త జె. వెంకట రమేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ మాసో త్సవాల్లో భాగంగా జరిగిన పోటీల విజేతలకు బహుమతి ప్రదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి విధిగా మొక్కలను పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. స్థానిక రామచంద్రా పురం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (అప్కాస్ట్) ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పర్యావరణం పరిరక్షణ మనందరి బాధ్యత అనే అంశంపై వక్తృత్వం, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు మొక్కలు, సైన్స్ పుస్తకాలు, ప్రశంసా పత్రాలు బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల ఆవరణలో ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు, విద్యార్థులతో పర్యావరణ ర్యాలీ నిర్వహిం చడమైనది. పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. చెట్లు - ప్రగతికి మెట్లు, మొక్కలు నాటండి - పర్యావరణాన్ని రక్షించండంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. సుధాకర్, విద్యార్థినీ విద్యార్థులను పర్యావరణ పరిరక్షణ పట్ల ఉత్తేజితులను చేశారు. అదే క్రమంలో మరొక ఉపాధ్యాయులు పువ్వాడ వెంకటేశ్వర్లు పిల్లలచే మొక్క లను నాటించే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మిగిలిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు సుమారుగా 150 మంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

ఫ్యాన్, ట్యూబ్‌లైట్ వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం హౌసింగ్ కార్యాలయంలో కొన్ని నెలలుగా ఫ్యాన్, ట్యూబ్ లైట్ పాడైపోయి సిబ్బంది ఇబ్బందులు పడుతుండటం గమనించిన గిరిజన జిల్లా నాయకుడు బోగిరి ప్రభాకర్, రాగాల పావని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బుదవారం సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా బోగిరి ప్రభాకర్ మాట్లాడుతూ రాగాల పావని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కరోనా సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని తెలిపారు.

ఉప ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కావలి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన పవన్ కళ్యాణ్ విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్య మంత్రి, మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆయనను అళహరి సుధాకర్ కలిసి అభినందించారు ఈ సందర్భం గా అళహరి సుధాకర్ మాట్లా డుతూ కావలి నియోజకవర్గ మండల అధ్యక్షులు, కావలి టౌన్ నాయకులు, వీరమహిళాలు, జనసైనికులు, అభిమానులు ఎదురుచూస్తున్న రోజు ప్రతి ఒక్కరీ తరపున మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు హదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

జనసేన సంబరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ నీటిపారుదల, అటవీ పర్యావరణ శాఖ మంత్రిపవన్ కళ్యాణ్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చిన్నా జనసేన,ఆధ్వర్యంలో మండలాధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల కూటమి నాయకులు ముప్పాళ్ల వెంకట్ చౌదరి, పుల్లయ్య నాయుడు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు రాక్షస ప్రభుత్వాన్ని తరిమికొట్టి ఎన్డిఏ కూటానికి పట్టం కట్టారన్నారు.కార్యక్రమంలో మండల జనసేన నాయకులు సిద్దు మంచాల రవీంద్ర,పెనుమాది నరసింహ, శైలేంద్ర, మధు, పాపారాయుడు, నాగార్జున విజయ్ సాయి, అంజి, హుస్సేన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

సర్వేయర్లు, వార్డెన్లతో ఎంఎల్ఎ భేటి

ప్రజాశక్తి-కోవూరు

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని అభినందించేందుకు ఉద్యోగ సంఘాలు క్యూ కడుతున్నాయి. కోవూరు నియోజకవర్గ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.వెంకయ్య ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలతో సత్కరి ంచారు. అనంతరం కోవూరు, బుచ్చిరెడ్డి పాలెం, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరు పేట మండలాలకు చెందిన సర్వేయర్లు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని శాలువాలతో సత్కరించి తమ అభిమానం చాటుకున్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తో ప్రత్యేకంగా భేటీ అయి వారి శాఖలకు సంబంధించిన వివరాలు, వివిధ పథకాలకు సంబంధించిన పురోగతిని ఎమ్మెల్యే కి వివరించారు.

ఘనంగా అమ్మవారి ఊరేగింపు..


ప్రజాశక్తి-ఉదయగిరి

సంతాన లక్ష్మి అమ్మవారి పసుపు కుంకుమ మహోత్సవాన్ని పట్టణంలో కనుల పండగగా ఆలయ నిర్వహణ ఊరేగింపు చేపట్టారు. బుధవారం మూడో స్థానిక బీసీ కాలనీలో సమీపంలో గల సంతాన లక్ష్మి అమ్మవారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా మూడవరోజు ఆలయ ధర్మకర్తలు పిన్నిబోయిన వెంకటయ్య, రవణమ్మ ఇంటి నుంచి అమ్మవారికి పసుపు కుంకుమతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమ, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.

కోవూరు వాసి కోల్‌కత్తాలో మృతి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మైథిలి హాల్లో సుదీర్ఘ కాలం ఆపరేటర్‌గా పనిచేసిన కోవూరు ప్రజలందరికీ సుపరిచితుడు పిచ్చుక శ్రీనివాసులు తీర్థయాత్రలకు బస్సులో ఐదవ తేదీ కోవూరు నుంచి బయలుదేరి 20 రోజులపాటు ఉత్తర భారతదేశంలో హిందూ దేవాలయాల తీర్థయాత్రలకు వెళ్లారు 18వ తేదీ ఉదయం కలకత్తాకు చేరారు. అక్కడ ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో వడదెబ్బ, గుండెపోటుతో మృతి చెందాడు. మతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం కోవూరుకి తీసుకొస్తున్నారు.





భోజన ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

భోజనం ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

.కావలి పట్టణం పట్టణం నివాసులు కానిస్టేబుల్ షేక్. బాబుల్ - రమీజ దంపతుల పెళ్లి రోజు సందర్భ ంగా బుధవారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో దాతలు కానిస్టేబుల్ షేక్. బాబుల్ - రమీజ దంపతులు పాల్గొని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తమ పెళ్లి రోజు సందర్భంగా పేదలకు ఒక్క పూటైనా ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు.

In The Court of The Principal Senior Civil Judge : Nellore
S.O.P.No. 31 / 2024

1. Namala Audilakshmi
2. Bomman Swathi - Pititioners

Vs

The Superintendent of Postoffice Posts India Department, Nellore Division, Nellore Division, Head Postoffice, Nellore-524001. - Respondent

జనరల్ నోటీసు

పై పిటిషన్‌లో 1వ పిటిషనరుకు భర్త 2వ పిటిషనరుకు తండ్రి గారు అయిన బి.వెంకటేశ్వర్లు నెల్లూరు పోస్టల్ డిపార్టుమెంటులో ఉద్యోగం చేస్తూ మరణించినందున ఆయనకు రావలన డెత్‌బెనిఫిట్ మరియు ఫ్యామిలీ పెన్షన్ తీసుకొనుటకు ఆయనకు వారసులుగా పై పిటిషనరులును నిర్ణయించి వారసత్వపు సర్టిఫికేట్ ఇవ్వమని పై కోర్టులో S.O.P.No. 31 / 2024 పిటిషన్ దాఖలు చేయగా ఆక్షేపణలు నిమిత్తం **తే26-06-2024**దిన వాయిదా వేసియున్నారు. కావున **ఆరోజు ఉదయం 10.30 గంటలకు** ఎవ్వరికైన ఏలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలిసింది.

T. బాల సుబ్రహ్మణ్యం, B.A., B.L.,
పిటిషనరులు తరపు న్యాయవాది, నెల్లూరు.